క్లుప్తంగా

కొండమల్లేపల్లి సీఐ బదిలీ

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి సీఐ వై. రవీందర్ రాచకొండ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన పోలీస్ సిబ్బంది, కొండమల్లేపల్లి ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా



డిండి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

డిండి: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ, పార్టీ మండల కార్యదర్శి కనకాచారి, సర్పంచ్ బొల్లే మంజుల, ఏఐవైఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి ఎనమల నవీన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వినయ్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని బాపూజీనగర్‌లో సోమవారం కట్టెల పొయ్యిపై వంట చేసి మహిళలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుజాత, ముత్తమ్మ, కవిత, వరమ్మ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

హాలియా: సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 5న యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన 3వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హాలియాకు చెందిన ఆకాంక్ష, కృష్ణవేణి పాఠశాలలకు 17 మంది చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ తెలిపారు. కటాస్ విభాగంలో గీతాంజలి, తరుణి, నాగచైతన్య, షణ్ముక్, కార్తీక్ బంగారు పతకాలు సాధించగా గౌతమ్, ప్రణతి, భువన ప్రవీణ్, నజీం బాబా, సాత్విక్ వెండి పతకాలు, దీక్షిత్, గాయత్రి, అర్జున్, రేషిత, నవతేజ్, నందన్, వర్మ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, మోదాల రవీందర్, డైరెక్టర్ లక్ష్మారెడ్డి, ప్రభాకర్, సతీష్‌రెడ్డి అభినందించారు.

ఉల్లాసభరితంగా కబడ్డీ పోటీలు



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

మిర్యాలగూడ: వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా సోమవారం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఉల్లాసభరితంగా సాగాయి. ఈ పోటీలను చూసేందుకు పలు గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో దేవాదాయ కమిటీ చైర్మన్ మేకల వెంకన్న, ఎంపీటీసీ మేక లలిత, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోల పాపయ్య, ధర్మకర్తలు సంధ్య, జయమ్మ, వెంకన్న, అంజయ్య, సతీష్, శేఖర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్, కృపాకర్‌రావు, రామాంజీ, దేవాదాయశాఖ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'తో పేదలకు మేలు

హాలియా: కంటి వెలుగు కార్యక్రమంతో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్యతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. అంధత్వం లేని తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ శిబిరంలో రోగులకు వైద్యులు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి, మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు అంజాద్‌ఖాన్, నాదెండ్ల వెంకటయ్య, అయూబ్‌ఖాన్, ఆవుల వెంకన్న, చాపల రవి, ఆటో లింగయ్య, ఏఎస్‌ఎం, ఆశ వర్కర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహిళలు ఉన్నత స్థానాలకు ఎదగాలి



హాలియా: చల్మారెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో మహిళా టీచర్లను సన్మానించిన దృశ్యం



మిర్యాలగూడ టౌన్: ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలను సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు



కొండమల్లేపల్లి: చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో..



డిండి: మహిళా దినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

హాలియా: సమాజంలో మహిళలు ఉన్నత స్థానాలకు ఎదగాలని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం దాసా వెంకన్న అన్నారు. చల్మారెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వడ్యా సునీత, గారపాటి శ్యామలాదేవి, కోరేపాక చంద్రకళ, జెగ్రిపోతుల లక్ష్మి, నామిరెడ్డి సులోచన, రమాదేవి, సౌమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హజారిగూడెం ప్రాథమిక పాఠశాలలో..

మండలంలోని హజారిగూడెం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సీడీపీఓ గంధం పద్మావతి, పీఏసీఎస్ డైరెక్టర్ గుంటక ధనలక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ వద్దిరెడ్డి అనూష, ప్రధానోపాధ్యాయుడు గుర్రం రవి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

చింతకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో..

కొండమల్లేపల్లి: మండలంలోని చింతకుంట్ల పరిధిలోని బుడ్డోనితండా అంగన్‌వాడీ కేంద్రం-2లో సోమవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి సీడీపీఓ పి. సరళ మాట్లాడారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ శాంతి, సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, సర్పంచ్ పి. రుద్రమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

డిండి మండల కేంద్రంలో..

డిండి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మేకల సాయమ్మ హాజరై మాట్లాడారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులకు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఏటి. రాధికాకృష్ణ, బూషిపాక వెంకటయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి, ప్రిన్సిపాల్స్ పద్మ, లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

కేఎస్‌ఎం కళాశాలలో అవగాహన..

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పర్సనాలిటీ డెవలప్‌మెంట్, నిత్య జీవితంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రనమంలో ప్రిన్సిపాల్ భిక్షమయ్య, డాక్టర్ భవానీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ ఎస్. సునంద, అకడమిక్ కోఆర్డినేటర్ టి. వెంకటరమణ, రాంరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, జె.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో..

మిర్యాలగూడ టౌన్: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 104ఏ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మిర్యాల శత్రయ్య, రీజినల్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు వాసవి, వనతి క్లబ్ మిర్యాలగూడ ఉపాధ్యక్షురాలు మాశెట్టి గీత బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వివిధ రంగాల్లోని 70 మంది మహిళలకు సన్మానించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ లకుమారపు పాండురంగయ్య, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి రేపాల శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మిట్టపల్లి సంధ్యారాణి, ఆర్‌ఈసీ మందక్లపు శ్రీనివాస్, కార్యదర్శి సతీష్, శ్రీనివాస్, వివిధ క్లబ్‌ల నిర్వాహకులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మిర్యాలగూడ టౌన్: ఎంపీ కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న గౌడ సంఘం నేతలు

మిర్యాలగూడ టౌన్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్, ఆయన కుమారుడు చెరుకు సుహాస్‌ను తన అనుచరులు చంపుతారంటూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బెదిరించిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సోమవారం మిర్యాలగూడ డివిజన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పందాల మదన్‌మోహన్‌గౌడ్, డివిజన్ గౌడ సంఘం అధ్యక్షుడు గుంటు శ్రీరాములుగౌడ్ మాట్లాడుతూ.. ఎంపీ కోమటిరెడ్డి వాఖ్యలు అగ్రకులాల అహంకారానికి నిదర్శనమన్నారు. ఆయన వెంటనే చెరుకు సుధాకర్, ఆయన కుమారుడు సుహాస్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్‌గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలగాని వెంకటేష్‌గౌడ్, దోరేపల్లి రాములుగౌడ్, దోరేపల్లి లింగయ్య, హరిబాబు, పాండు తదితరులున్నారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి

దేవరకొండ: చెరుకు సుధాకర్, ఆయన కుమారుడు సుహాస్‌కు ఫోన్ చేసి బెదిరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ నేతలకు రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో అంజయ్య, రాములుగౌడ్, వెంకటేశ్వర్, వెంకటయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

హాలియా: చెరుకు సుధాకర్‌పై హత్యాయత్నానికి కుట్ర పన్నిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసీ యువజన సంఘం అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం హాలియా పట్టణంలోని విశ్రాంత భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ నేతలను రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడాలనే ప్రయత్నాన్ని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, పిల్లి వెంకట్‌యాదవ్, అన్నెబోయిన కొండల్, జోగు రమేష్‌ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుంది



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి: ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, బీఆర్‌ఎస్ పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఆచరణ సాధ్యంకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని చెబుతూ కనీసం నాలుగు గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ కొండూరు భవానీపవన్‌కుమార్, అంగిరేకుల గోవర్ధన్, ఎరుకలి వెంకటయ్యగౌడ్, వాంకుడావత్ రవికుమార్, జటావత్ హరినాయక్, లింగంపల్లి వెంకటయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జూదరుల అరెస్ట్

మిర్యాలగూడ: మాడ్గులపల్లి మండల శివారులో దేవిరెడ్డి గోపాల్‌రెడ్డి బత్తాయి తోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ నరేష్ సోమవారం తెలిపారు. మాడ్గులపల్లి మండలం దాచారం గ్రామానికి చెందిన జెగ్రిపోతుల వెంకన్న, అలుగుబెల్లి లక్ష్మారెడ్డి, మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన పుల్లెంల సైదులు, కట్టంగూరు మండలం అయిటిపాములకు చెందిన సున్నం ప్రకాశ్, ఎస్‌కె. చాంద్‌లపై కేసులు నమోదు చేసి రూ.17,760 నగదుతోపాటు ఐదు సెలఫోన్‌లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కొండమల్లేపల్లి: మండలంలోని దోనియాల గ్రామానికి చెందిన ఎలిమినేటి నరసింహ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం నరసింహ మిత్రులు తమ వంతుగా అతడి భార్యకు రూ.43 వేలు, దేవరోనితండా సర్పంచ్ ఇస్లావత్ రాకేశ్ రూ.3వేలు ఆర్థికసాయం అందజేశారు.

కమ్యూనిటీ హాల్ నిర్వహణ కమిటీ ఎన్నిక

దేవరకొండ: పట్టణ శివారులో నూతనంగా నిర్మించిన బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్వహణ కమిటీని సోమవారం దేవరకొండలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా దేవరకొండ పట్టణానికి చెందిన పొట్ట మురళిని, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి గ్రామానికి చెందిన నూనె సురేష్‌తో పాటు పలువురిని ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శులుగా, గౌరవ అధ్యక్షులుగా, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏకుల సురేష్, ఎర్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘటనా స్థలం పరిశీలన

పెద్దవూర: మండలంలోని ముసలమ్మచెట్టు గ్రామ సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద ఆదివారం రాత్రి ట్రాలీ ఆటోను గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో త్రిపురారం మండలం లక్‌పతితండాకు చెందిన ధనావత్ రాంకోటి(75), ధనావత్ పస్‌వాలీ(45)లు మృతిచెందారు. సోమవారం మిర్యాలగూడ డీఎస్పీ పి. వెంకటగిరి ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సాగర్ సీఐ కె. నాగరాజు, పెద్దవూర ఎస్‌ఐ పచ్చిపాల పరమేష్ ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు చేయూత

మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు బంజారా మహిళ ఎన్‌జీఓ ఫౌండర్ డాక్టర్ ఆనంద్, హరిప్రియ సంయుక్తంగా సోమవారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, రజిత, రాజు, ఈసీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అధ్యక్షుడిగా రమేశ్‌నాయక్



దేవరకొండ: బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా రమావత్ రమేశ్‌నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం రమేశ్ నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

గోవర్ధనాచారికి వైద్య సేవా సామ్రాట్ అవార్డు



మిర్యాలగూడ: పట్టణంలోని హనుమాన్‌పేటకు చెందిన పగిడిమర్రి గోవర్ధనాచారి వైద్య సేవా సామ్రాట్ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహించిన లలిత కళా సాంస్కృతిక సంస్థ వారి ఉగాది పురస్కారాలలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. గోవర్ధనాచారికి అవార్డు దక్కడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చింతపల్లి: మహిళా దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి: తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆయన హాజరై మాట్లాడారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఆడబిడ్డ పుట్టినప్పటి నుంచి పెళ్లి చేసే వరకు అనే పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఎంపీడీఓ రాజు, సీడీపీఓ లావణ్యకుమారి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేతాశ్రీశైలం, కిష్టమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

పెద్దఅడిశర్లపల్లి: తెలంగాణ ప్రభుత్వం పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడాకారులకు అండగా ఉందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఘనపురం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెలుగూరి వల్లపురెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు, సర్పంచ్ తోటకూరి పరమేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్



హాలియా: గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా: ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలంలోని పాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన గంగమ్మ జాతరకు ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ బిల్లకంటి లక్ష్మిశ్రీను, నాయకులు ధర్మారెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు కాట్నం నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో జైవీర్‌రెడ్డి పూజలు..

గంగమ్మ తల్లిని కాంగ్రెస్ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజారమేష్‌యాదవ్, నాయకులు కట్టెబోయిన కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో నిర్వహించిన గంగమ్మ జాతరకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్ వేర్వేరుగా గంగమ్మను దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూరలో..

పెద్దవూర: మండలంలోని చలకుర్తి గ్రామంలో సోమవారం గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు ఎమ్మెల్యే భగత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నాయకులు వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, కర్ణ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే..

నాగార్జునసాగర్: పెద్దవూర మండలం ముసలమ్మ చెట్టు గ్రామ స్టేజీ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను నాగార్జునసాగర్‌లోని కమలానెహ్రూ ఆస్పత్రి మార్చురీలో ఎమ్మెల్యే భగత్, ట్రైకార్ చైర్మన్ రామచందర్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పరిశీలించి నివాళులర్పించారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీని నిలిపివేయాలి



దేవరకొండ: ధర్నా నిర్వహిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల దరఖాస్తుదారులు



మిర్యాలగూడ: ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, వెంటనే ఇళ్ల పంపిణీని నిలిపివేయాలని సీపీఐ నాయకులు సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. డ్రాలో పూర్తిగా అనర్హులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు వచ్చాయని ఆరోపించారు. మొదటగా వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండీ సయ్యద్, నాయకులు డి. లింగానాయక్, బంటు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

మిర్యాలగూడ: అర్హులకు మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన పేదలు స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆర్డీఓ కార్యాలయం వద్దకు చేరుకుని లబ్ధిదారులతో మాట్లాడారు. అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తహసీల్దార్‌కు వినతి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని 27వ వార్డు శాంతినగర్‌లో ఇళ్లు ఉన్నవారికే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించారని సోమవారం మండల తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. అనర్హులను తొలగించి అర్హులైన పేదలందరికీ డబుల్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రజుమంలో పగిడోజు జానకిరామాచారి, సాగర్, సర్దార్, యాదయ్య, లక్ష్మి, అలివేలు తదితరులున్నారు.

దేవరకొండలో..

దేవరకొండ: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై దరఖాస్తుదారులు పెద్దఎత్తున ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అధికారులు రీ సర్వే నిర్వహించాలని కోరారు. అంతకుముందు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

అడిషనల్ కలెక్టర్‌కు వినతి

మున్సిపాలిటీ పరిధిలో అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని బీజేపీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుకు సోమవారం నల్లగొండలో వినతిపత్రం అందజేశారు. రీ సర్వే నిర్వహించి నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, చెనమోని రాములు తదితరులున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



మిర్యాలగూడ టౌన్: స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న కొత్తపేట పాఠశాల విద్యార్థులు



మిర్యాలగూడ అర్బన్: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్ నాగలక్ష్మి

మిర్యాలగూడ టౌన్: మండలంలోని కొత్తపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోలి కృష్ణ, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించి అలరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ పసుపులేటి శ్రీనివాస్, హెచ్‌ఎం అబ్బాస్ అలీ, టీచర్లు పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో ఎంపీపీఎస్‌లో..

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని బాపూజీనగర్‌లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ నాగలక్ష్మి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

గుమ్మడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..

కొండమల్లేపల్లి: మండల పరిధిలోని గుమ్మడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సంజీవకుమార్, మహేశ్వరి, రహమాన్, వెంకట్‌రెడ్డి, విజయ్, క్రాంతి, అనూష తదితరులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..



కొండమల్లేపల్లి: గుమ్మడవెల్లి పాఠశాలలో..

10 నుంచి జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటక పోటీలు

మిర్యాలగూడ: మిర్యాలగూడలో ఈ నెల 10 నుంచి జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు, పులి కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం పట్టణంలోని వినాయక దేవాలయంలో నాటక పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక కళా కేంద్రం నిర్వహణ కార్యదర్శి పి. రామావతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, కోశాధికారి పి. లక్ష్మీనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గుర్రంపోడు: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారికి కనీస వేతనం నెలకు రూ.26,500 ఇవ్వాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి పోలె సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జెడ్పీహెచ్‌ఎస్‌తో పాటు, తేనపల్లి, వట్టికోడు జెడ్పీహెచ్‌ఎస్‌లను సందర్శించి మధ్యాహ్న భోజన కార్మికులకు కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లుల కోసం అన్ని మండల కేంద్రాల్లో 10వ తేదీన, 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాలకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మేడి సైదులు, రేపాక పార్వతమ్మ, వెలుగు అంజమ్మ, మేడి అనిత, రాములమ్మ, లింగమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.